## క్లుప్తంగా

### నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**వాల్మీకిపురం:** స్థానిక షిరిడిసాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు చైర్మెన్, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 9గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### పది ఫెయిలైనా మళ్లీ బడికి

**మదనపల్లె సిటీ:** పదోతరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులను మళ్లీ పాఠశాలల్లో చేర్పించి గ్రాస్ ఎన్రోల్‌మెంట్‌ను వందశాతం పూర్తి చేయాలని డీవైఈఓ క్రిష్టప్ప అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదిలో ఫెయిలైన ఇద్దరు విద్యార్థులను మళ్లీ బడిలో చేర్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ వందశాతం సాధించేందుకు ప్రభుత్వం ఓ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకుని మళ్లీ బడిలో చేర్పించాలన్నారు. వారికి ప్రభుత్వపరంగా అందాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సుబ్బారెడ్డి, టీచర్లు ఫణీంద్ర, మహమ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయురాలిపై విచారణ

**మదనపల్లె సిటీ:** మదనపల్లె మండలం బాలాజీ నగర్ ఉర్దూ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న నుజ్‌హత్ నఫీసాపై ఆ పాఠశాల పేరెంట్స్ కమిటీ చేసిన ఫిర్యాదుపై మదనపల్లె డీవైఈఓ క్రిష్టప్ప మంగళవారం విచారణ చేపట్టారు. ఆయన పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీతో సమావేశమయ్యారు. వారి నుంచి అభిప్రాయాలు సేకరించారు. వారిచ్చిన అభిప్రాయాలు క్రోడీకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు.

### షరీఫ్ సేవలు అభినందనీయం



షరీఫ్‌ను సన్మానించిన ఏఎస్పీ, ఎస్‌పీఎం, తపాలా సిబ్బంది

**పెద్దతిప్పసముద్రం:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు 23 ఏళ్ల పాటు సేవలందించిన అసిస్టెంట్ బీపీఎం ఎస్‌ఎం.షరీఫ్ సేవలు అభినందనీయమని మదనపల్లి పోస్టల్ శాఖ ఏఎస్పీ నీలిమ, పీటీఎం ఎస్‌పీఎం రెడ్డిశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని టి.సదుం పోస్టాఫీసులో ఏబీపీఎంగా పని చేసి మదనపల్లికి బదిలీ అయిన సందర్భంగా మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసులో షరీఫ్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన సేవలను కొనియాడుతూ సిబ్బంది శాలువలతో సత్కరించారు. సమావేశంలో బి.కొత్తకోట ఎస్‌పీఎం రాజారెడ్డి, మెయిల్ ఓవర్‌సీర్, జీడీఎస్‌లు శివప్రసాద్, జక్కల హరి, నరసింహులు, భానుప్రకాష్, లక్ష్మీపతి, స్వాతి, నవనీత, కళ తదితరులు పాల్గొన్నారు.

### 8 నుంచి ఎల్లమ్మ తిరునాల

**కలికిరి:** కలికిరి గ్రామదేవత ఎల్లమ్మ తిరునాల 8 వతేదీ నుంచి 11వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి జాగరణ, అమ్మవారి కథాకాలక్షేపంతో జాతర ప్రారంభమవుతుందన్నారు. ఆదివారం ఉదయం అమ్మవారి ఊరేగింపు, సిద్ధపూజ, మధ్యాహ్నం నుంచి బోనాల సమర్పణ, రాత్రి చాందిని బండ్ల ఊరేగింపు, 10న సర్వదర్శనం, రాత్రి లంకాదహనం, పుష్పపల్లకీ ఊరేగింపు, 11న పార్వేట ఉత్సవం, కళ్లిపాటుతో జాతర ముగుస్తుందన్నారు.

**ఎల్లమ్మ జాతరపై సీఐ సమీక్ష**

నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న కలికిరి ఎల్లమ్మ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేయనున్న నేపథ్యంలో బందోబస్తు నిర్వహణపై వాల్మీకిపురం సీఐ సురేష్ మంగళవారం ఆలయ ధర్మకర్త, నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఆలయానికి సంబంధించి అమ్మవారికి మొదటి బోనం సమర్పణ, సంప్రదాయాలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్లింపు తదితరాలపై చర్చించారు. పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

### ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి

**పీలేరు రూరల్ :** ప్రభుత్వ ప్రోత్సాహకాలు మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు అన్నారు. మంగళవారం మండలంలోని తలపులలోని సస్య అగ్రోఫార్మ్స్ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి ప్రభుత్వం మంజూరు చేసిన మామిడి కలెక్షన్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికంగా ఉన్న మామిడి పంటకు గిట్టుబాటు ధర లభించేలా చూడడంలో భాగంగా మామిడిపంటపై ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 52 కలెక్షన్ సెంటర్లు మంజూరు చేశామని, 17 సెంటర్లు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని చెప్పారు. దీంతో మామిడి రైతులు నేరుగా మార్కెటింగ్ చేసుకునే సౌకర్యం కల్గిందని తెలిపారు. బోదేషావలి, రామ్మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ‘జగనన్న సురక్ష’తో సత్వర సేవలు

**డీపీఓ ధనలక్ష్మి**



పోతబోలులో జగనన్న సురక్షపై అవగాహన కల్పిస్తున్న డీపీఓ ధనలక్ష్మి



నిమ్మనపల్లె: లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందిస్తున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళి

**మదనపల్లె :** జగనన్న సురక్షతో సత్వర సేవలు లబ్ధిదారులకు అందుతాయని డీపీఓ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని పోతబోలు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్వేను స్పెషల్ ఆఫీసర్ హోదాలో డీపీఓ ధనలక్ష్మి పరిశీలించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. నెలరోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే అలాంటి వారికి లబ్ధి చేకూర్చాలన్నారు. 11 రకాల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోతపోలు పంచాయతీకి చెందిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం (ఎస్‌డబ్ల్యూపీఎస్)ను పరిశీలించారు. కేంద్ర నిర్వహణపై పంచాయతీ సెక్రటరీ షాబాద్‌కు పలుసూచనలు ఇచ్చారు. అనంతరం ఐసీడీయస్ సీడీపీఓ సుజాతతో కలిసి పోతబోలు, తురకపల్లె అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ప్రీ స్కూల్ అటెండెన్స్‌ను పరిశీలించారు. పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను పిల్లలను వయసువారీగా వేరుచేసి వారికి నేర్పించాల్సిన యాక్టివిటీస్‌పై కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరయ్య, మండల జేఎస్‌కే ఇన్‌చార్జ్ పోతబోలునాగరాజ, వలంటీర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం**

**రామసముద్రం:** జగనన్న సురక్షలో ప్రజలు ఎంతో కాలంగా పరిష్కారం దొరకని సమస్యలు కూడా పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ కుసుమకుమారి తెలిపారు. మంగళవారం ఊలపాడు, కమ్మవారిపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి హాజరైయ్యారు. గతంలో వివిధ కారణాలతో సాంకేతిక లోపంతో లబ్ధిపొందని వారికి తక్షణ మార్గాలను చూపించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, మండల సచివాలయల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు చరణ్, రెడ్డెమ్మ, నవిత, వెంకటరమణ, తహసీల్దార్ దైవరాజన్, ఎంపీడీఓ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

**అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకే..**

**తంబళ్లపల్లె:** ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ సందప్ప తెలిపారు. మంగళవారం కుక్కరాజుపల్లెలో జగనన్న సురక్ష శిబిరం జరిగింది. గ్రామవలంటీర్లు, గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు, ఉద్యోగులు ఇంటింటా సర్వేలో గుర్తించిన సమస్యలను పరిష్కరించారు. 11 రకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయమ్మ, కుక్కరాజుపల్లె సర్పంచు రామ్‌రాజ్, రెడ్డికోట సర్పంచు నాగమణి, సింగిల్‌విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్ ఉపాల్గొన్నారు.

**అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు**

**నిమ్మనపల్లె :** అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని మదనపల్లె ఆర్డీఓ ఎం.ఎస్. మురళి అన్నారు. మంగళవారం మండలంలోని ముష్టూరు, కొండయ్యగారిపల్లె గ్రామాల్లో సర్పంచులు చంద్రాయుడు, వరలక్ష్మిల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీఓ లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేలా ఎవరు మిగిలిపోకుండా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఏ ఒక్కరు పథకం అందలేదంటూ ఇబ్బంది పడకూడదని తెలిపారు. జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, నాయకులు శశిధరరెడ్డి, యుగంధరరెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు, తహసీల్దార్ సీ.ఆర్. మంజుల, ఈఓపీఆర్డీ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న సురక్ష ప్రజలకు వరం**

**గుర్రంకొండ:** జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఒక వరం అని జిల్లా సర్వేఅధికారి జయరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని నడిమికండ్రిగ, ఎల్లుట్ల సచివాలయాల్లో జగనన్న సురక్ష పథకం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా రెండు సచివాలయల పరిధిలో సురక్ష పథకానికి దరఖాస్తు చేసుకొన్న 342 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఈపథకం పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీడీవో వెంకటేశులు, ఏఓ నాగశివారెడ్డి, ఆర్ఐ మహేష్, ఎంపీటీసీలు బాబయ్య, సుధీర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, వీఆర్వోలు వెంకట్రమణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

**పేదలకు మంచి చేయాలని..**

**కేవీపల్లె :** పేదలకు మేలు చేయడం కోసం జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నట్లు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జయరామచంద్రయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వగళ్లలో జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం చురుగ్గా చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగా అందుతున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మండలంలోని గాలివారిపల్లె, తువ్వపల్లెలో గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహులు, సర్పంచ్ రామ్‌ప్రసాద్‌నాయుడు, మాజీ సర్పంచ్ ఆనంద్‌రెడ్డి, ఖాదర్‌బాషా గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





తంబళ్లపల్లె: సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, గుర్రంకొండలో...



పీలేరులో ధ్రువపత్రాల పంపిణీ

**పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**పెద్దతిప్పసముద్రం:** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ మండల కన్వీనర్ డ్రిప్ రమణ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని సంపతికోటలో నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించి పలు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు ధ్రువ పత్రాల పంపిణీ**

**ములకలచెరువు:** ములకలచెరువు, బురకాయలకోట గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్‌లు విజయమ్మ, అహమ్మద్‌బి ప్రజలకు వివరించారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**కలికిరి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్‌లు ప్రతాప్‌రెడ్డి, వెంకటరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ అన్నారు. కలికిరి-4, అద్దవారిపల్లి గ్రామ సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష క్యాంప్‌లలో ప్రజలకు ధృవీకరణ పత్రాలు అందయేశారు. 11 రకాల సేవలను ప్రభుత్వం ఉచితంగా పొందే అవకాశం కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాలలో తహసీల్దారు భాగ్యలత, ఎంపీడీఓ గంగయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, సర్పంచ్ గంగయ్య, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

**ఉచితంగా సేవలు**

**పీలేరు :** జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ, పీలేరు పట్టణం 2వ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రకాల సేవలకు ఎలాంటి రుసుము చెల్లించకుండా అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కాకులారంపల్లెలో 232 సర్టిఫికెట్లు, బండ్లవంక గ్రామ సచివాలయంలో 240 సర్టిఫికెట్లు జగనన్న సురక్ష కార్యక్రమంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వై. హరిణి, ఎంపీటీసీ బింధు, ప్రత్యేకాధికారి నాగరాజు, తహశీల్దార్ ధనుంజయలు, ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి, నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్‌జీ కళాశాలలో మౌలిక వసతులు భేష్



నాక్ బృందంతో ఎస్‌జీ కళాశాల ప్రిన్సిపాల్

**పీలేరు రూరల్ :** స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు అద్భుతంగా ఉన్నాయని నాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) బృందం ఆర్‌ఆర్‌బీఎం విశ్వవిద్యాలయం ఆల్వార్ రాజస్థాన్ ఉపకులపతి ఆచార్య శీల్‌సింధు పాండే, రాణి చెన్నమ్మ విశ్వవిద్యాలయం, బెల్గాం అర్థశాస్త్ర ఆచార్యులు ఆచార్య తల్వార్ సభన్న, మహారాష్ట్రలోని సతారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాలకృష్ణ కామ్లే అన్నారు. స్థానిక ఎస్‌జీ కళాశాలను నాక్ తనిఖీలో భాగంగా రెండో రోజు మంళవారం కళాశాలలో తెలుగు, ఆంగ్ల విభాగాలు, గణితం, భౌతిక, వృక్ష శాస్త్ర విభాగాలు తనిఖీ చేశారు. కళాశాలలోని సౌర విద్యుత్ ప్లాంటు, ఉద్యానవనం, క్యాంటీన్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పరిశీలించిన వివిధ అంశాలను మదింపు చేసి గ్రేడ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కళాశాలలో మంచి విద్య వాతావరణం ఇక్కడుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల పిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నారాయణస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



ఎమ్మెల్యే చింతలకు చెక్కును అందిస్తున్న దాత

**వాల్మీకిపురం:** మండలంలోని గండబోయనపల్లి కోటలో వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గండబోయనపల్లికి చెందిన రెడ్డెప్ప రెడ్డి కుమారుడు గంగిరెడ్డి రోహిత్ రెడ్డి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల గ్రామానికి వచ్చిన రోహిత్ రెడ్డి గ్రామంలోని పురాతన సత్యమ్మ తల్లి ఆలయాభివృద్ధికి రూ.5లక్షల చెక్కును తన తండ్రితో కలసి మంగళవారం ఎమ్మెల్యే చింతలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో దాత నగదును అందించడం అభినందనీయమన్నారు. సొంతూరు, మనకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రాంతాన్ని మరవకూడదని దాత తెలియజేశారని, గ్రామంలోని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఆనంద రెడ్డి, కృష్ణాంజనేయులు, ప్రసాద్ రెడ్డి, శివరాం రెడ్డి, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో సకాలంలో సేవలు



మాట్లాడుతున్న సీడీపీఓ నాగవేణి

**తంబళ్లపల్లె:** అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులు, బాలింతలు, కిషోర్‌బాలికలు, చిన్నారులకు సకాలంలో సేవలు అందించాలని సీడీపీఓ నాగవేణి కోరారు. మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో కురబలకోట మండల అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతంలో కురబలకోట మండలం మదనపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉండేది. ప్రస్తుతం కురబలకోటను తంబళ్లపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు కిందకు తెచ్చారు. అలాగే మదనపల్లె ప్రాజెక్టు పరిధిలోని బి.కొత్తకోటను ఐసీడీఎస్ ప్రాజెక్టుగా మార్చి ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం మండలాలను బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో కలిపారు. నియోజకవర్గంలో రెండు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి చేసి చిన్నారుల భవితకు బంగారుబాట వేయాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంచేస్తే చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యాబోధనతో మంచి ఫలితాలు



మాట్లాడుతున్న డీవైఈఓ క్రిష్టప్ప

**మదనపల్లె సిటీ:** సాంకేతిక పద్ధతులతో విద్యాబోధన చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని డీవైఈఓ క్రిష్టప్ప అన్నారు. మంగళవారం స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు డిజిటల్ విద్యాబోధనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శిక్షణలో పలు అంశాలను నేర్చుకుని విద్యార్థులకు బోధన చేయాలన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాలలో డిజిటల్ టెక్నాలజీ ద్వారా బోధన చేయనున్నట్లు తెలిపారు. కాలేజీ డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ డిజిటల్ విద్యావిధానం గురించి ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, అధ్యాపకులు శివరాంరెడ్డి,మధు, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటు ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**కలికిరి:** ప్రైవేటు ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని జిల్లా మాస్ మీడియా అధికారి (డెమో) దేవశిరోమణి అన్నారు. కలికిరి పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంబీబీఎస్ వైద్యులు, దంత వైద్యులు, ల్యాబ్‌లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు ఏపిఎంసిఈ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రెమిడి క్లినిక్, అపర్ణ క్లినిక్, శ్రీనివాస, శ్రీలీల, మాధురి దంత వైద్యశాలలకు అనుమతులు లేక పోవడంతో పది రోజులు గడువు లోపు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. కలికిరిలో ప్రైవేటు ఆసుపత్రులు తనిఖీ సమాచారం తెలియడంతో పలు ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు క్లినిక్‌లు మూసివేశారు.

### క్వారీని పరిశీలించిన మైన్స్ అధికారులు

**పెద్దతిప్పసముద్రం:** మండలంలోని పులికల్లు పంచాయతీ గుడ్డంపల్లి సమీపంలోని క్వారీని మంగళవారం మైన్స్ అధికారులు పరిశీలించారు. క్వారీ నుంచి వచ్చే భీకర పేలుళ్ళ శబ్దాలకు ఇళ్లు, వ్యవసాయ బోర్లు, పాఠశాలలు బీటలు బారుతున్నాయి, క్వారీని నిలుపుదల చేయాలని గ్రామస్తులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అంతేగాక గ్రానైట్ నిక్షేపాలు ఉన్న స్థలాలను గుర్తించి కొంత భూమికి మాత్రం రాయల్టీ చెల్లించి ప్రభుత్వం నుంచి లీజు అనుమతులు పొంది పక్కనున్న స్థలాల్లో కూడా అనధికారికంగా తవ్వకాలు చేపడుతున్నారని ప్రజలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన మండల్ మీట్‌లో కూడా ఎంపీటీసీ సభ్యుడు క్వారీ వ్యవహారాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై సాక్షిలో వరుస కథనాలు కూడా ప్రచురితం కావడంతో మదనపల్లి నుంచి మైన్స్ అసిస్టెంట్ జియాలజిస్ట్ పెద్దిరెడ్డి క్వారీతో పాటు బీటలు బారిన ప్రభుత్వ పాఠశాలలు, గృహాలు, వ్యవసాయ బోర్లను పరిశీలించారు.

### పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**మదనపల్లె సిటీ:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వన్‌డిపో కార్యాలయ ఆవరణంలో అల్లనేరేడు, పనస, ఖర్జూరం 50 మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిపో ఆవరణంలో పచ్చదనం కోసం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో ప్రతి సిబ్బందిని భాగస్వాములు చేస్తామని చెప్పారు.

### వివేకానందను యవత ఆదర్శంగా తీసుకోవాలి

**మదనపల్లె సిటీ:** యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాని వాసవీ క్లబ్ అధ్యక్షులు నరేంద్రకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆవివేకానంద చూపిన మార్గాలు నేటికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో ఐఈసీ అధికారి కృష్ణమూర్తి, క్లబ్ గవర్నర్ వెంకటేష్, శివప్రసాద్, లక్ష్మిపతి, రాజేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 12న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



మాట్లాడుతున్న ఏడీ కృష్ణకిషోర్

**మదనపల్లె సిటీ:** మదనపల్లె పట్టణం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 12న దివ్యాంగులు, వయోవృద్ధులకు అవసరమైన సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ కృష్ణకిషోర్ తెలిపారు. మంగళవారం వెలుగు పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది భారత ప్రభుత్వ సామాజిక సాధికారిత మంత్రిత్వశాఖ సౌజన్యంతో అల్మికో సంస్థ దివ్యాంగులు, వృద్ధులకు ఉపకరణాలు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. వెలుగు పాఠశాల, వృద్ధాశ్రమాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శ్రీకాంత్, వెలుగు కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## దారి సమస్యపై వైఎస్సార్ కాలనీవాసుల ఆందోళన



సమస్యపై సర్పంచ్ ఆనందరెడ్డితో మాట్లాడుతున్న తహసీల్దార్ మహబూబ్‌చాంద్

**మదనపల్లె :** కోళ్లబైలు పంచాయతీ వైఎస్సార్ నల్లగుట్టవారి కాలనీవాసులు దారి సమస్యపై మంగళవారం ఆందోళన నిర్వహించారు. చాలాకాలంగా కాలనీవాసులు ఉపయోగిస్తున్న దారిని ఉన్నపళంగా కొందరు వ్యక్తులు మూసివేసి కంచె వేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ నిరసన తెలిపారు. దారి లేక పోవడంతో కాలనీలోకి ఆటోలు, తాగునీటి ట్యాంకర్లు వచ్చేందుకు వీలుపడలేదని, పిల్లలను పాఠశాలలకు పంపేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. సర్పంచ్ ఆనందరెడ్డి కాలనీవాసులతో సమస్యపై అడిగి తెలుసుకున్నారు. దారికి వినియోగిస్తున్న స్థలం తమ పట్టాభూమిగా పేర్కొంటూ కొందరు వ్యక్తులు కంచె వేస్తున్నారని చెప్పడంతో వారితో మాట్లాడారు. కాలనీవాసుల సమస్యను తహసీల్దార్ మహబూబ్‌చాంద్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె సర్వేయర్ సుబ్రహ్మణ్యంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీవాసులను, భూయజమానులను పిలిచి మాట్లాడారు. భూమిని పూర్తిగా సర్వే చేసి పట్టాభూమికి సరిహద్దులు తెలిపితే తమకు అభ్యంతరం లేదని యజమానులు చెప్పారు. రెండురోజులు వేచిచూడాలని, దారి సమస్యకు పరిష్కారం చూపుతామని తహసీల్దార్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆర్ఐ రెడ్డెప్ప, వీఆర్వోలు జయరామరెడ్డి, అశోక్, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలి

**–ఐఎఫ్‌ఎస్ ర్యాంకర్ భువనేశ్వర్**



భువనేశ్వర్‌ను సన్మానిస్తున్న సేతు, చల్లపల్లి తదితరులు

**మదనపల్లె సిటీ:** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పరుచుకొని చదవాలని ఐఎఫ్‌ఎస్ జాతీయ స్థాయి ర్యాంకర్ నారా భువనేశ్వర్ అన్నారు. మంగళవారం స్థానిక సొసైటీకాలనీలోని విజయభారతి పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. భువనేశ్వర్ మాట్లాడుతూ తాను ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదివి శ్రీహరికోట రీసెర్చ్ సెంటర్లో కొన్ని రోజులు పని చేశానన్నారు. సివిల్ సర్వెంట్‌గా పనిచేయాలన్న తన లక్ష్యాన్ని సాధించేందుకు ఎంతో కష్టపడినట్లు తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే చిన్నప్పటి నుంచే విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సేతు, బీజేపీ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, అజ్మతుల్లాఖాన్ పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి



అల్లూరి, పింగళి వెంకయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వాల్మీకిపురం:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతిని స్థానిక జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక తరిగొండ రోడ్డులోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లోకనాథం, సురేంద్రన్, ఖాజాబీ, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంకొండ:** మండలంలోని చెర్లోపల్లెలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలువు వక్తలు అల్లూరి సీతారామరాజు దేశానికి చేసిన సేవల్ని కొనియాడారు. అనంతరం స్వామి వివేకానంద, భారతీయ త్రివర్ణపతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించి వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రెడ్డిమునినాయుడు, భరత్‌చౌదరి, ఓబీసీ మోర్చా కార్యదర్శి రెడ్డిరాజు, రాఘవ, తిమ్మరాజు పాల్గొన్నారు.